క్లుప్తంగా

నిర్దేశిత లక్ష్యాలు చేరుకోవాలి



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ వెంకటరమణ

మందస: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని డీఎల్‌పీఓ ఐ.వెంకటరమణ అన్నారు. మందసలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీపీడీపీ 2024–25 ప్లాన్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు పీఎఫ్‌ఎంఎస్ ఖర్చులు, ఆరోగ్యశ్రీ కార్డులు, ఈకేవైసీ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విశ్వకర్మ, స్వామిత్ర పథకాలపై సమీక్షించారు. సమావేశంలో ఎంపీడీఓ అరసాడ రఘుపతిరావు, డీపీఆర్‌సీ పేరాడ ఆనందరావు పాల్గొన్నారు.

దివ్యాంగుల పునరావాస కేంద్రానికి సాయం



సాయం అందిస్తున్న విద్యార్థినులు

కంచిలి: మండపల్లిలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ప్రాంగణంలో దివ్యాంగ చిన్నారుల సేవార్థం నిర్మిస్తున్న పునరావాస కేంద్రానికి ఇచ్ఛాపురం మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ మొత్తాన్ని సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుల్ల రమేష్‌కు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మహనీయుల మార్గం అనుసరణీయం



ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి వేషధారణలో విద్యార్థి

ఇచ్ఛాపురం రూరల్: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే మహనీయుల అడుగుజాడల్లో నడవాలని ప్రధానోపాధ్యాయుడు కొత్తపల్లి సుహాష్‌చంద్ అన్నారు. గురువారం మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్, స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

9న లోక్ అదాలత్




పోలీసులతో సమీక్షిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కొటబొమ్మాళి: మార్చి 9న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్. ప్రసన్నలత తెలిపారు. గురువారం కోర్టు హాలులో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, జలుమూరు పోలీసులతో సమీక్ష నిర్వహించారు. అదాలత్ నిర్వహణపై పలు ఆదేశాలిచ్చారు. ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషిచేయాలని సూచించారు. ముందస్తుగా కేసుల రాజీ వివరాలు కోర్టుకు తెలియజేయాలన్నారు.

రేపు మున్సిపల్ సమావేశం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ బి.గిరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ కల సాకారం



కవిటిలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్

కవిటి: ఐదు దశాబ్దాల క్రితం కవిటిలో ఏర్పాటు కావాల్సిన విద్యుత్ సబ్‌స్టేషన్ కల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇచ్ఛాపురం మాజీ శాసనసభ్యుడు పిరియా సాయిరాజ్ మొక్కవోని దీక్షతో నేడు సాకారమైంది. ఏపీఈపీడీసీఎల్ కంపెనీ విశాఖప్రాంత మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయంలో నిరంతరం సంప్రదింపులు జరిపిన సాయిరాజ్ కృషి ఫలించింది. దీంతో కవిటి పట్టణం పరిధిలో 24 గంటల విద్యుత్ సరఫరాలో కొత్తమైలురాయిగా ఈ సబ్‌స్టేషన్ నిలవనుంది.

పౌష్టికాహారం..
శిశువులకు వరం



అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటున్న గర్భిణులు

- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ చర్యలు
- గర్భిణీలకు నెలనెలా ఆరోగ్య పరీక్షలు
- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఇంటింటికీ పంపిణీ



ఆస్పత్రిలో ఆరోగ్యకరంగా ఉన్న నవజాత శిశువులతో తల్లులు

ఇచ్ఛాపురం రూరల్: మాతాశిశు సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. మహిళలు గర్భందాల్చిన నుంచి నెలనెలా వైద్య పరీక్షలు చేయడం, ఆరోగ్య జాగ్రత్తలు వివరించడం, అంగన్‌వాడీ కేంద్రాల నుంచి పౌష్టికాహారం సరఫరా చేయడం, రక్తహీనతతో బాధపడేవారికి మందస్తుగానే వైద్యం చేస్తుండటంతో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో శిశుమరణాలు లేకుండా ఉంటున్నాయి. ఆరోగ్యవంతమైన శిశువుల జన్మిస్తుండటంతో వైద్యవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఐసీడీఎస్ ప్రాజెక్ట్	అంగన్‌వాడీ కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు
ఇచ్ఛాపురం రూరల్, అర్బన్	260	666	1195
సోంపేట	227	606	948

సంపూర్ణ పోషణ కిట్లు..

గర్భస్థ సమయంలో మహిళలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి. హెచ్‌బీ (హిమోగ్లోబిన్) సరిపడా ఉంటే ప్రసవ సమయంలో ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఈ నేపథ్యంలో శిశువులు బలంగా, ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నెలకు సరిపడా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తోంది. రాగి పిండి, బెల్లం, ఎండు ఖర్జూరం, వేరుశనగ చెక్కీలు, గుడ్లు, బియ్యం, నూనె, పాలు సకాలంలో సరఫరా చేస్తోంది. ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తల చొరవతో గర్భిణులు ఓ వైపు పౌష్టికాహారం తీసుకుంటూ వైద్యుని సలహా మేరకు మందులు వాడటంతో గర్భంలో శిశువు ఎదుగుదల బాగుంటోంది. అవయవాల సక్రమ ఎదుగుదలతో ఆరోగ్యకరమైన శిశువులు జన్మిస్తున్నారు.

నెలనెలా వైద్య పరీక్షలు..

గర్భిణీగా రిజిస్టర్‌లో ఏఎన్‌ఎం వివరాలు నమోదు చేసిన నుంచి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ప్రతి గర్భిణీకి ప్రసవించేలోగా నాలుగు యాంటినేటల్ చెకప్స్(ఏఎన్‌సీని వైద్యులు నిర్వహిస్తారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి నెలనెలా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేస్తున్నారు.

సేవలు భేష్



గర్భిణీగా ఉన్నప్పుడు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించిన సేవలు భేషుగ్గా ఉన్నాయి. వైద్య సిబ్బంది సూచనలు మేరకు మందులు వాడటంతో పాటు నెలనెలా అందించిన పౌష్టికాహారం వల్ల నాకు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంది.

– ఉప్పాడ గోపి, బాలింత, పురుషోత్తపురం, ఇచ్ఛాపురం మండలం

పౌష్టికాహారంతో మేలు..



గర్భిణీగా ఉన్నప్పుడు ప్రతి నెలా అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించిన పౌష్టికాహారంతో నాకు ఎంతగానో మేలు జరిగింది. పాలు, గుడ్లు, చెక్కీ, ఖర్జూరం వంటి పోషక విలువలు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల సుఖ ప్రసవం జరిగింది. పాప ఆరోగ్యంగా ఉంది.

– దూపాన కృష్ణకుమారి, బాలింత, ఈదుపురం, ఇచ్ఛాపురం మండలం

వలంటీర్ల సేవలు నిరుపమానం



ఇచ్ఛాపురం రూరల్: అవార్డు గ్రహీతలను సత్కరిస్తున్న పిరియా విజయ, నాయకులు



సోంపేట: వలంటీర్లను సత్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, వారు అందిస్తున్న సేవలు నిరుపమానమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గురువారం ఇచ్ఛాపురం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మండల, మున్సిపాలిటీ స్థాయిలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా వంటి విపత్తు సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి వలంటీర్లు విశేష సేవలు అందించారని గుర్తు చేశారు. ఈ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి తట్టుకోలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం మండలంలో డి.సంతోషీ కుమారీ సేవా వజ్ర, కొప్పల సరస్వతి, రాపాక మీన, బుడ్డ సుచిత్ర, బెమరా రేణుక, లోలాక్షిలు సేవారత్న అవార్డులు, మున్సిపాలిటీలో లోపింటి నీలవేణి, కె.దివాకర్, జి.ప్రమీళ సాహూ, పి.శకుంతల, ఎం.శైలజలు సేవా రత్న అవార్డులు పొందారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ చైర్మన్ నర్తు నరేంద్ర, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీ దివ్య, లాభాల స్వర్ణమణి, వైస్ ఎంపీపీలు దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశ్ పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు సాలిన ఢిల్లీ, ఆశి పురుషోత్తమరెడ్డి, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, మాజీ జెడ్పీటీసీ దక్కత నూకయ్య రెడ్డి, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



వలంటీర్లకు సెల్యూట్ చేస్తూ..

సోంపేట : దేశానికే ఆదర్శంగా నిలిచిన వలంటీర్ల సేవలకు వందనమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేటలోని ప్రైవేటు కల్యాణ మండపంలో గురువారం వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ మీ పరిధిలోని 50 కుటుంబాలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, ఎంపీటీసీ పొడుగు కామేష్, పార్టీ నాయకులు యర్ర రజని, ఎస్.హరీష్, తామాడ పద్మావతి, రామారావు, సతీష్, బి.కామేశ్వరరావు, శంకర్, ధర్మ, ఉదయ్, దున్న మాధవరావు, పొందూరు బాలరాజు పాల్గొన్నారు.

బెహరా కమ్యూనిటీ హాలు ప్రారంభం



సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: సోంపేట పట్టణంలో బెహరా(కండ్ర) కులస్తులకు కమ్యూనిటీ హాలు నిర్మించి మాట నిలబెట్టుకున్నామని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించి పార్టీ గెలుపునకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిరియా విజయ అన్నారు. సోంపేటలో మండల పరిషత్ నిధులతో నిర్మించిన బెహరా కులస్థుల కమ్యూనిటీ హాల్‌ను ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అధ్యక్షతన జెడ్పీ చైర్‌పర్సన్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు జక్కం రమేష్, ఎంపీటీసీలు పొడుగు కామేష్, ధర్మారావు, పార్టీ నాయకులు తోట ఢిల్లీ, మల్లా వెంకటరమణ, చింతల భీమారావు, సంగారు గోవిందు, కోటరాజు, సూరాడ పాపారావు, కండ్ర కులపెద్దలు నాగుల సింహాచలం, జగన్నాథం, గణేష్ బెహరా పాల్గొన్నారు.

బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహావిష్కరణ



టెక్కలి: రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్ఈ తిరుమలరావు



కోటబొమ్మాళి: రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

టెక్కలి: టెక్కలి వంశధార కార్యాలయంలో గురువారం మాజీ ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాజగోపాలరావు వర్ధంతి సందర్భంగా కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని వంశధార ఎస్ఈ డి.తిరుమలరావు నేతృత్వంలో ఆవిష్కరించి జిల్లాలో వంశధార అభివృద్ధికి చేసిన కృషిని గుర్తు చేశారు. కార్యక్రమంలో వంశధార ఈఈ కె.శ్రీకాంత్, అధికారులు పి.సుధాకర్, ప్రదీప్, మన్మథరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: జిల్లాకు వంశధార ప్రాజెక్టును తీసుకొచ్చిన బొడ్డేపల్లి రాజగోపాలరావు చిరస్మరణీయులని కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నూక సత్తిరాజు అన్నారు. గురువారం బొడ్డేపల్లి రాజగోపాలరావు వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద రాజగోపాలరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, ఎస్.వినోద్, చింతాడ అనిరుద్రుడు, మెట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

మందస యువతి ప్రతిభ



కొండల సహన

మందస: మందస పట్టణానికి చెందిన కొండల సహన ప్రతిభచాటింది. ఐఎఫ్‌హెచ్ సింగింగ్ సూపర్‌స్టార్ సంస్థ నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు కొండల ఢిల్లేశ్వరరావు కుమార్తె సహన ఓ వైపు ఐసీఐసీఐ బ్యాంక్ హైదరాబాద్ బ్రాంచిలో పని చేస్తూనే జాతీయస్థాయిలో నిర్వహించిన పాట పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి సాధించింది. ఇండియన్ ఫిల్మ్ హౌస్ బెంగళూరు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 17 రాష్ట్రాల నుంచి 1300 మంది గాయకులు పాల్గొనగా సహన విజేతగా నిలిచి గోల్డ్‌మెడల్ దక్కించుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ సంగీత విద్వాంసులు గిన్ని అప్పలస్వామి వద్ద సంగీతం నేర్చుకున్నానని, ఉద్యోగంతో పాటు సంగీతాన్ని కూడా కొనసాగిస్తానని తెలిపారు.

వలసల నివారణకే 'ఉపాధి'



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న చిరంజీవి

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాల్లో వలసలు నివారించేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా వేతనదారులకు పనులు కల్పిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకుడు నగిరెడ్ల చిరంజీవి అన్నారు. గురువారం మశాఖపురంలో రూ.8లక్షలతో వరదగట్టు ఉపాధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ మాధవరావు, పాల దానేష్, రాతిల దేవరాజు, పాల వెంకటేష్,ఆశి లోరనాథం, ఏపీఓ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శ



ఎంపీటీసీని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి-1 ఎంపీటీసీ సభ్యుడు కమ్మకట్టు శ్రీనివాసరెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో గురువారం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లయ్య, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, మండల పార్టీ కన్వీనర్ నూక సత్తిరాజు, నాయకులు పి.వెంకటరావు, సుంకరి జనార్దన, జి.నాగభూషణరావు, బమ్మిడి శ్రీనివాసరావు, అల్లు కల్యాణి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి

కంచిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముండ్ల సచివాలయం పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్ర ప్రధాన్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో గృహప్రవేశాలు



నూతన గృహం వద్ద సాయిరాజ్

కంచిలి: మండలంలో వివిధ గ్రామాల పరిధిలోని జగనన్న కాలనీల్లో గురువారం గృహప్రవేశాలు నిర్వహించారు. చిన్నకొజ్జిరియా పంచాయతీ పరిధి చంద్రుపుట్టుగలో గృహప్రవేశానికి మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ హాజరయ్యారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ గౌనప సీతారాం, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ తప్పనిసరి

కాశీబుగ్గ: పలాస డివిజన్‌ని కార్మిక శాఖ పరిధిలో ఉన్న దుకాణాలు, సంస్థల యజమానులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సహాయ కార్మిక కమిషనర్ ఎల్లాజీరావు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా మీ–సేవా, సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనిపక్షంలో అపరాధ రుసుం విధిస్తామ స్పష్టం చేశారు.

శాశ్వత భూహక్కు పుస్తకాల పంపిణీ



భూమి పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

కంచిలి: 'వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష' పథకం ద్వారా భూములున్న రైతులందరికీ శాశ్వత ప్రయోజనం చేకూరిందని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. జాడుపూడి పంచాయతీ బసవపుట్టుగలో రైతులకు భూమి పుస్తకాలు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పలికల జయరాం, లడ్డుకేశవపాత్రో, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పుట్టిన రోజు వేడుకలు



మంత్రి అప్పలరాజుతో నాయకులు, అభిమానులు

కాశీబుగ్గ : రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పుట్టిన రోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నాయకులు, అభిమానుల సమక్షంలో మంత్రి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉన్నతాధికారులు, నాయకులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు సర్పంచ్‌లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆడిటోరియం ప్రారంభం



ఆడిటోరియాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లువంటివని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గురువారం ఇచ్ఛాపురం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.5లక్షలు జెడ్పీ నిధులతో నిర్మించిన ఆడిటోరియాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ యు.నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతీదివ్య, లాభాల స్వర్ణమణి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, వైస్ ఎంపీపీలు డి.వివేకానందరెడ్డి, డి.గురుమూర్తి, సర్పంచ్‌లు నర్తు ప్రసాద్, గుజ్జు ఢిల్లీరావు, నీలాపు సారథి, సంతోష్ మండల, కారంగి త్రినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ ఆశి మంధాకిని, కౌన్సిలర్లు నీలాపు లక్ష్మీ, పరపటి మంజు, బచ్చు జగన్, పి.మధు, సీహెచ్ తిరుపతి, కిరణ్ బెహరా, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాష్ పట్నాయక్, జేసీఎస్ కన్వీనర్లు ఆశి పురుషోత్తమరెడ్డి, సాలిన ఢిల్లీ, కాళ్ల సత్య యాదవ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపజేయండి



మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్

టెక్కలి: ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల లబ్ధి విషయంలో అర్హులెవరైనా మిగిలిపోతే తక్షణమే గుర్తించి పథకాలు వర్తింపజేయాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ ఆదేశించారు. టెక్కలి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో పట్టణంలోని ఐదు గ్రామ సచివాలయాల వలంటీర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగి కొన్ని రకాల సాంకేతిక కారణాలతో అందుకోలేని వారిని గుర్తించాలని పేర్కొన్నారు. సమావేశంలో సర్పంచ్ జి.సుజాత, ఎంపీడీఓ విజయలక్ష్మి, జేసీఎస్ ఇన్‌చార్జి ఎస్.మోహన్, ఎంపీటీసీ పి.హేమలత, ఈఓ మల్లేశ్వరరావు, నాయకులు కె.అజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ బల్ల గిరిబాబు

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు సూదికొండ గ్రామంలో సీసీ రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు శంకుస్థాపన చేశారు. కౌన్సిలర్ శిష్టు బృందావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి అంబటి ఆనందరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి, నాయకులు బగాది సింహాచలం, సీపాన శ్రీరాములు, పిట్టా భాస్కరరావు, దాసరి శంకర్, మార్పు కృష్ణ, కొంచాడ సుధాకర్, బోనెల కృష్ణ, సీపాన లోకేష్, గజ్జి మల్లేష్, ధర్మాన ఎర్రయ్య, దాసరి కృష్ణ, పట్నాన సూర్యనారాయణ, బందాపు షణ్ముఖ, వలంటీర్లు ఆది, వినోద్, దుర్యోధన పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 28 మందికి ఉద్యోగాలు

టెక్కలి: టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జేకేసీ, కృష్ణపట్నం సెక్యూరిటీ సర్వీసెస్, విశాఖపట్నం పేటీఎం సంయుక్తంగా గురువారం నిర్వహించిన జాబ్ మేళాలో 28 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 62 మంది హాజరు కాగా చివరగా 28 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, వైస్ ప్రిన్సిపాల్ బి.సతీష్‌కుమార్, జేకేసీ కోఆర్డినేటర్ బి.ఝాన్సీరాణి పాల్గొన్నారు.

26న గంగాదేవి గావు సంబరాలు

కంచిలి: మండల కేంద్రంలో కంచిలి పంచాయతీ గొల్లకంచిలిలో ఈ నెల 26 నుంచి 28 వరకు డొక్కర వంశీయుల గంగాదేవి గావు సంబరాలు నిర్వహించనున్నారు. మూడు రోజులపాటు పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయని నిర్వాహకులు ఒక ప్రటనలో పేర్కొన్నారు.